విద్యార్థులతో ఇస్రో శాస్త్రవేత్త డిప్యూటీ జనరల్ మేనేజర్

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో చంద్రయాన్ 2 విజయవంత ప్రదర్శన సంబరాలు ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థుల ఆనంద సంబరాలు శాస్త్రవేత్తల బృందం వరదయ్యపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపగ్రహాలు రాకెట్ల ప్రదర్శన ప్రపంచ అంతరిక్ష వారం సంబరాలను నాలుగో తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇస్రో ఇందులో భాగంగానే జిల్లాస్థాయి సైన్సు ఉత్సవాన్ని గ్రామీణ ప్రాంతమైన వరదయ్యపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తుండడం గమనార్హం. ఈ సందర్భంగా బాలమురళి షార్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలని, ఏ పట్టణాలకు పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంత స్థాయి నుండి మీలోని నైపుణ్యం గుర్తించి పూర్తిగా అన్ని విధాల సహాయ సహకారాలు అందించే వాతావరణం సొసైటీలో ఉందని, ప్రస్తుతం పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. పోటీ ప్రపంచంలో పోటీపడి సక్సెస్ దిశగా అడుగులు వేయాలని, దేశం అన్ని రంగాల్లో ప్రపంచ స్థాయిలో పోటీ పడుతుందని ప్రపంచం మన దేశం వైపు చూస్తుందని ఈ దేశ సంపద విద్యార్థులు యువకులేనని వచ్చే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమణయ్య, ఎమ్ఈఓ, వ్యాయామ ఉపాధ్యాయులు, బందిల కుమార్ తదితర టీచర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొననున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నారాయణవనం : మండల కేంద్రంలోని నారాయణవనం మండలం కీలగరం పంచాయతీలో నేడే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని మండల వైకాపా కన్వీనర్ ఇ.సొరకాయలు తెలిపారు. కీలగరం పంచాయతీ పరిధిలోని ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని ప్రభుత్వం అందించు ఉచిత వైద్య సేవలను, మందులను పొందాలనికోరారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మరియు నారాయణవనం జడ్పీటీసీ మరియు జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ ఎంపీపీ పి.దివాకర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి మరియు ఆర్ డి.ఏకాంబరం పాల్గొననున్నారు. కావున డీసీసీబీ డైరెక్టర్, కో-ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు, నారాయణవనం మండల వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు అన్ని సచివాలయ కన్వీనర్లు గృహసారథులు వాలంటీర్లు తప్పక హాజరుకావలన్నారు.

భార్యను చంపిన నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : తన జల్సాలకు అడ్డొస్తున్నారని భార్యను, బామ్మర్దిని హత్య చేసిన ముద్దాయిని అలిపిరి పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అలిపిరి పోలీస్స్టేషన్లో జరిగిన సమావేశంలో ఈస్ట్ డిఎస్పి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర నాందేడ్ జిల్లా థర్డ్ కుర్దు పూర్ణ రోడ్డు నవజీవన్ నగర్ కు చెందిన యువరాజ్ సాంబాజి సర్వాదే కు 12 సంవత్సరాల క్రితం మనిషా యువరాజు సర్వాదే తో వివాహం అయింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడికి చిన్నతనం నుంచి అంగవైకల్యం. మేస్త్రి పనులు చేసుకుంటున్న యువరాజు చెడులు వాటిలకు బానిసై, తన సంపాదన మొత్తం చెడు అలవాటులకు జల్సా లెక్కచిపెట్టేవాడు. కుటుంబ పోషణ, చిన్న కుమారుడి వైద్య చికిత్సలకు కూడా ఖర్చు చేసేవాడు కాదు. ఈ క్రమంలో కుటుంబానికి చెందిన ఇంటి స్థలాన్ని 40 లక్షలకు అమ్మేసి జలచాలు చేశాడు. దీనిని ప్రశ్నించినందుకు భార్యను, బావమరిది హర్షవర్ధన్ కైలాద్ దుద్మల్ ను చంపేస్తానని బెదిరించి, ఏడాదిక్రితం ఇంటి నుంచి వెళ్ళిపోయి హైదరాబాద్ గోవా అంటే ప్రాంతాల్లో తిరుగుతూ జలషాలు చేసేస్తున్నాడు. భార్య బామ్మర్ది ఇతనికి ఫోన్ చేస్తూ వారు బాధలు చెబుతూ తనకు సంతోషం లేకుండా చేస్తున్నారని అందుకు వారిద్దరిని వదిలించుకోవాలని పదకు వేశాడు. నాలుగు రోజుల క్రితం తాను తిరుపతిలో ఉన్నానని సోమవాన్ని దర్శించుకొని ఇంటికి వెళ్దాం రమ్మని చెప్పి వారిద్దరిని పిలిపించాడు. నాందేడ్ నుంచి హైదరాబాద్కు ట్రైన్ టికెట్ బుక్ చేసి, హైదరాబాదు నుంచి తిరుపతికి ఫ్లైట్ టికెట్లు బుక్ చేసి ఈనెల 5వ తేదీన తిరుపతికి పిలిపించుకున్నాడు. తిరుపతి కపిల్ తీర్థం సమీపంలోని ఓరియన్ హోటల్ లో రూమ్ తీసుకొని ఉన్నారు. భార్య బామ్మర్ది ఇద్దరూ అర్ధరాత్రి గదులు నిద్రించే సమయంలో కత్తి తీసుకొని వారిరువుని విచక్షణ రహితంగా నరికి హత్య చేశాడు. హోటల్ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గురించి గాలింపులు చేపట్టి ఎనిమిదో తేదీ సాయంత్రం ఐదు గంటలకు అన్నమయ్య సర్కిల్ వద్ద అతని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ అబ్బన్న ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రామనామస్మరణతో సాగిన
అయోధ్యకాండ అఖండ పారాయణం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: శ్రీవారి అనుగ్రహంతో సృష్టిలోని సకల జీవరాశులు సుభిక్షంగా ఉండాలని, సకల కార్యాలు సిద్ధించాలని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై సోమవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు 4వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తజనరంజకంగా జరిగింది. శ్రీ హనుమత్ సమేత సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల సమక్షంలో కార్యక్రమం ఆద్యంతం రామనామస్మరణతో సాగింది.ఇందులో 12, 13వ సర్గలలోని 142 శ్లోకాలను పారాయణం చేశారు. యోగవాసిష్టం - ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. వేద పండితులు అఖండ పారాయణం చేయగా పలువురు భక్తులు భక్తిభావంతో వారిని అనుసరించి శ్లోక పారాయణం చేశారు.ధర్మగిరి వేద పాఠశాల పండితులు ఆచార్య రామానుజాచార్యులు, అనంత గోపాల కృష్ణ, పివిఎస్ఎస్.మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన వేద పారాయణ దారులు, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన పండితులు పాల్గొన్నారు.పారాయణం ప్రారంభానికి ముందు టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు శ్రీమతి లావణ్య బృందం " ఓ రామ నీ నామమేమి రుచిరా..." చివర్లో " రామ రామ రత్న జతిత సింహాసన..." భజన కీర్తనలను వీనులవిందుగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో పండితులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మన ఎమ్ఆర్పీఎస్ న్యూస్ ఛానెల్ని ఆదరించండి : ఆదూరు రత్నం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఒక హోటల్ ప్రాంగణంలో మన ఎంఆర్పీఎస్ యూ ట్యూబ్ న్యూస్ ఛానల్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ప్రజలందరూ ఆదరించాలని నవ్యాంధ్ర ఎమ్ఆర్పీ ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం మాదిగ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ గత 18 ఏళ్లుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో పాల్గొని, ఎన్నో ఉద్యమాలు చేసి, తరువాత కాలంలో మన ఎమ్ఆర్పీఎస్ ని స్థాపించి ఉద్యమాలు చేసిన పల్లాల సునీత, పల్లాల శ్రీనివాసులు గత కొద్ది రోజులు నుండి, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి, ఆర్థిక స్వావలంబన కొరకు, వారు పడుతున్న బాధలు ప్రజలకు, ప్రభుత్వ, పెద్దలకు తెలియజెప్పడానికి, పల్లాల శ్రీనివాసులు, మన ఎమ్ఆర్పీఎస్ అనే యూ ట్యూబ్ న్యూస్ ఛానల్ ఏర్పాటు చేయడం, దానిని ప్రారంభించేలా అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఛానల్ కు నవ్యాంధ్ర ఎమ్ఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ తమ సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం ఈ మన ఎమ్ఆర్పీఎస్, న్యూస్ ఛానెల్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ మన ఎమ్ఆర్ పీఎస్ యూ ట్యూబ్ న్యూస్ ఛానల్ రోజు రోజుకి అభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో శాటిలైట్ ఛానెల్ గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పల్లాల శ్రీనివాసులు పల్లాల సునీత, నవ్యాంధ్ర ఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం, మాదిగ ద్వారా గూడూరు లోని ఒక హోటల్ లో ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ ఛానల్ ముఖ్య ఉద్దేశ్యం పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం చేసేందుకు మాత్రమే ఈ ఛానల్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రస్తుతం ఈ ఛానల్ ను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు తీసుకొని వెళ్లేలా ఎమ్ఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, కోటి, మల్లి, జగదీష్, పెంచలయ్య, శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్న మండల నాయకులు

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : విజయవాడ కేంద్రంగా సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి ప్రజా ప్రతినిధుల సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల సమావేశం కు హాజరైన వరదయ్యపాలెం మండల వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,మండలపరిషత్ దామోదర్ రెడ్డి , మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు.పాల సుబ్రమణ్యం రెడ్డి, అరుదూరు సర్పంచ్ శ్రీధర్ రెడ్డి జెసి కన్వీనర్ చిన్న ఏపి రాష్ట్ర దేవాంగ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

ఇచ్చుకో.......తవ్వుకో ! కొల్లకొడుతూ ఎల్లలు దాటిస్తున్నారు
నాయకులు అండ దండలు - కనిపించని అనుమతులు

ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు - పట్టించుకోని రెవెన్యూ,పోలీసులు,అటవిశాఖాధికారులు

మాముళ్ళ మత్తులో భుగర్భగనులు శాఖ

విశాలాంధ్ర - బాలాయపల్లి : తెల్లరాయి అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేక పోయిన అటవీ, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల్లో సైతం తవ్వకాలు జరుపుతున్నా రెవెన్యూ, పోలీసులు, అటవి, భుగర్భగనులు శాఖ అధికారులు మాముళ్ళకు అలవాటపడి పట్టించుకోవడంలేదు.దీంతో తెల్లరాయి పడుతుంది అంటే వెంటనే రాత్రికి రాత్రి భారీ యంత్రాలు పెట్టి లోడేస్తున్నారు.రాజకీయ పార్టీ నాయకులు అండతో మాముళ్ళు ఇస్తు 60 నుంచి 100 అడుగులు లోతు లోడేస్తున్నారు.దీంతో ఆయా గ్రామాల నుంచి తెల్లరాయి సరిహద్దులు దాటు తోంది.ప్రభుత్వాదాయానికి గండి.......కొన్నేళ్లుగా ఆయా గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న తెల్లరాయి వ్యాపారంతో ప్రభుత్వాదాయానికి గండి పడుతోంది. ఒక్కో లారీ తెల్లరాయి రూ.1.50 నుంచి రూ.2.00 లక్షల వరకు ఉంటుంది. ఇలా వారానికి పదుల సంఖ్యలో తెల్లరాయి లారీలు, టిప్పర్ల ద్వారా రాత్రిళ్లు ఎల్లలు దాటుతోంది. మరికొన్నిచోట్ల తెల్లరాయి పెద్దపెద్ద గుండ్లను ఎక్స్కవేటర్లతో పెకలించి ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా రహస్య ప్రదేశానికి తరలించి అక్కడ గూడూరు, బాలాయపల్లి,వెంకటగిరి ప్రాంతాల నుంచి కూలీలను తీసుకువచ్చి తెల్లరాయిని నాణ్యంగా మలుస్తున్నారు.

అధికారులు అండ దండలతో రవాణా :

బాలాయపల్లి మండలంలోని నాయుడుచెరువు కండ్రిగ, కడగుంట, మన్నూరు, నిండలి, బాలాయపల్లి, అలిమిలి, పల్లిపాడు, పిగిలాం,జార్లపాడు,వద్ద ఉన్న చెరువు, అటవీ భూముల్లోనూ, సమీపంలో పోరంబోకు భూముల్లోనూ తెల్లరాయి తవ్వకాలను యథేచ్ఛ గా సాగిస్తున్నారు. అంతేకాక అసైన్డ్మెంట్ భూముల్లోనూ తవ్వకాలు సాగిస్తున్నారు. కొన్ని చోట్ల అగ్రిమెంట్ భూముల లబ్ధిదారులకు తలమో ఫలమో(నగదు) ముట్టజెప్పి రాయి ని తవ్వి తరలిస్తున్నారు. నాయుడు చెరువు కండ్రిగ ప్రాంతాల్లో అర్ధరాత్రి ఎక్స్కవేటర్లను ఉపయోగించి తవ్వకాలు జరిపి రాత్రికిరాత్రే టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు.

మాముళ్ళ మత్తులో అధికారులు :

తెల్లరాయి తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నా అధికారుల మాముళ్ళ మత్తులో దాడులు మాత్రం శూన్యం.అసైన్డ్ భూముల్లో జరుపుతున్న తవ్వ కాల వల్ల భూములు ఎందుకు పనికిరా కుండా పోతున్నాయి. సంబంధిత అధికారులకు తెలిసినా, ప్రజలు సమాచారం ఇస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు.

అనుమతులు మాకు వద్దు :

ఎక్కడైనా తెల్లరాయి తవ్వకాలు జరపాలంటే రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేసుకోవాలి. అనుమతులు పొందిన తరువాతే తవ్వకాలు జరపాలి. అలాగే కూలీలకు లేబర్ చట్టం కింద కనీసం వేతనం చెల్లించడంతోపాటు ఎనిమిది గంటలు పని చేయించాలి. పనిచేసే చోట అన్ని సౌకర్యాలు కల్పించాలి. సేకరించిన తెల్లరాయిని తరలించాలన్నా అనుమతి తప్పనిసరి. ఇలాంటిదేమీ లేకుండా రాజకీయ పార్టీ నాయకులు అండ దండలతో తెల్లరాయిని తరలించేందుకు అక్రమార్కులు అనుమతులు మాకు వద్దు అని యదేచ్ఛగా రవాణచేస్తున్నారు.

చెక్పోస్టు అధికారులకు మాముళ్ళు :

తెల్లరాయి అక్రమంగా తరలిపోతున్న మార్కెటింగ్ చెక్పోస్టులు, అటవీశాఖ చెక్పోస్టులు అధికారులు మాముళ్ళు మత్తులో లారీలు వదలడంతో ఎల్లలు దాటుతుంది.ఇక ఆ శాఖ సిబ్బంది వీలున్న సమయంలో వచ్చి సంతకాలు చేసి పోతుంటారు. అటవీ, పోలీసు, మార్కెటింగ్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తే తెల్లరాయి అక్రమ వ్యాపారానికి చెక్పెట్టవచ్చని పలువురు అంటున్నారు.

జగనన్న మహిళా మార్టు ఏదీ..?
ఏడాదన్నరగా కొలిక్కిరాని హామీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : మహిళ ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ఏర్పాటు చేయాలనుకున్న జగనన్న మహిళా మార్టు మాటలకే పరిమితమైంది. మహిళా సంఘ సభ్యుల నుంచి నిధులు వసూలు చేసి ఏడాదన్నర అవుతున్నప్పటికీ మార్టు ఏర్పాటు అమలుకు నోచుకోలేదు. సంఘం సభ్యుల నుంచి వసూలు చేసిన సొమ్ము ఏ ఖాతాలో ఉంచారో కూడా తెలియడం లేదు. మహిళా మార్టు ఏర్పాటు చేస్తే సంఘ సభ్యులకు ఎంతో ఉపయోగపడనుంది.శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో అధికారిక గణాంకాల ప్రకారం 1,383 మహిళా సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల్లో 13వేల మందికి పైగా సభ్యులు ఉన్నారు. మహిళా సంఘ సభ్యులు ఆర్థిక స్వావలంబన సాధించడానికి పట్టణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న మహిళా మార్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తిరుపతి, పుంగనూరులో మహిళా మార్టులు ఏర్పాటు చేశారు. జగనన్న మహిళా మార్టు శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మార్టు నిర్వహించడానికి అవసరమైన పెట్టుబడి కోసం మహిళా సంఘ సభ్యులు ఒక్కొక్కరి నుంచి రూ.150లు వంతున వసూలు చేశారు. ఇలా వసూలు చేసిన సొమ్ము సుమారు రూ.20లక్షల వరకు వచ్చింది. ఈ సొమ్ము మెప్మా అధికారులు తీసుకున్నారు. ఆ తరువాత ఈ సొమ్మును ఏ ఖాతాలో జమచేశారో తెలియడం లేదు. ఏడాదన్నరగా ఈ సొమ్ము అలాగే ఉంది. జగనన్న మహిళా మార్టు ఏర్పాటుకు పురపాలక సంఘం అధికారులు భవనం కేటాయించవలసి ఉంది. శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖినది ఒడ్డున (సూపర్ బజారు కూడలి సమీపంలో) ఉన్న పాత అన్నా క్యాంటీన్ భవనం జగనన్న మహిళా మార్టుకు కేటాయించడానికి పురపాలక సంఘం అధికారులు ముందుకు వచ్చారు. ఆ భవనం చాలా చిన్నదిగా ఉండటం... వ్యాపారానికి అనుకూలంగా లేక పోవడంతో మెప్మా అధికారులు అంగీకారం తెలుపలేదు. శ్రీకాళహస్తి కూరగాయాల మార్కెట్ పక్కనే ఉన్న మీ సేవ కేంద్ర భవనం తమకు కేటాయిస్తే అనుకూలంగా ఉంటుందని మెప్మా అధికారులు కోరారు. అయితే ఏ కారణంగానో ఈ భవనం కేటాయించడానికి గతంలో ఉన్న పురపాలక శాఖ అధికారులు అంగీకరించలేదు. భవన సమస్య కారణంగా శ్రీకాళహస్తిలో జగనన్న మహిళా మార్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. తిరుపతిలో మంచి లాభాలు తిరుపతిలో ఏర్పాటు చేసిన జగనన్న మహిళా మార్టుతో మంచి లాభాలు వస్తున్నాయి. ఈ మార్టులో రోజుకు సగటున రూ.2లక్షల వరకు వ్యాపారం జరుగుతోంది. నెలకు రూ.40 నుంచి రూ.50లక్షల వరకు ఈ మార్టులో వ్యాపారం జరుగుతోందని మెప్మా అధికారులు చెబుతున్నారు. ఏడాదిలో సుమారు రూ.40లక్షల వరకు లాభం వచ్చిందని అధికారులు అంటున్నారు. ఇలా లాభం వచ్చిన సొమ్మును పెట్టుబడి పెట్టిన మహిళా సంఘం సభ్యులకే ఇస్తున్నారు. శ్రీకాళహస్తిలో కూడా జగనన్న మహిళా మార్టు ఏర్పాటు చేస్తే వ్యాపారం బాగా జరిగి... మంచి లాభాలు వస్తాయని సంఘ సభ్యులు అంటున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి జగనన్న మహిళా మార్టు త్వరితగతిన ఏర్పాటు చేయాల్సి ఉంది. భవన సమస్యతోనే...శ్రీకాళహస్తిలో భవన సమస్య కారణంగానే జగనన్న మహిళా మార్టు ఏర్పాటులో జాప్యం జరుగుతోందని మెప్మా ప్రాజెక్టు డైరెక్టరు రాధమ్మ 'విశాలాంధ్ర'కు తెలిపారు. మార్టు ఏర్పాటుకు పురపాలక సంఘం వారు భవనం కేటాయించ వలసి ఉందన్నారు. స్వర్ణముఖినది ఒడ్డున ఉన్న అన్నా క్యాంటీన్ భవనం కేటాయించడానికి పురపాలక సంఘం వారు ముందుకు వచ్చారని.. అయితే ఆ భవనం అనుకూలంగా లేక పోవడం వలన కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న భవనం తాము అడిగామన్నారు. అయితే వారు ఆ భవనం ఇవ్వక పోవడంతో మార్టు ఏర్పాటు జాప్యం జరుగుతోందని పీడీ రాధమ్మ తెలిపారు. భవనం ఇస్తే మార్టు ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

చెన్నేరి జగనన్న కాలనీ వద్ద ప్రైవేటు ఫామ్ హౌస్ అభివృద్ధి పనులు

వ్యవసాయయోతర భూమిగా మార్చకుండానే బోర్డు,ఆర్చి నిర్మాణాలు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం చెన్నేరి జగనన్న కాలనీకి సమీపంలో ఓ ప్రైవేటు ఫామ్ హౌస్ వెలుస్తోంది.వ్యవసాయ భూములను వ్యవసాయయోతరభూమిగా మార్చకనే ఫామ్ హౌస్ అభివృద్ధి పనులకు సంబంధిత యాజమాన్యం తెరతీసింది.ఇందులో భాగంగానే నామ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు ఆర్చి నిర్మాణాలు కొనసాగుతున్నాయి.వివరాలు ఇలా ఉన్నాయి తమిళనాడు చెన్నైకి చెందిన కొందరు చెన్నేరి జగనన్న కాలనీ సమీపంలో దాదాపు 83 ఎకరాలను కొనుగోలు చేశారు.సర్వే నెంబరు 78/1, 80,81,89/1,90/5, 91/5, నుంచి 208/7 వరకు పట్టా భూములను కొనుగోలు చేసి ఇందులో ఫామ్ హౌస్ ను అభివృద్ధి చేస్తున్నారు. అయితే ఫామ్ హౌస్ అభివృద్ధి పనులన్నీ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా కమర్షియల్ ఫామ్ హౌస్ అభివృద్ధి చేయాలంటే వ్యవసాయ భూమిని వ్యవసాయయోతరభూమిగా మార్చాల్సి ఉంది.భూమి కన్వర్షన్ కోసం ప్రభుత్వానికి కొంత మొత్తాన్ని ఫామ్ హౌస్ యజమాని చెల్లించాల్సి ఉంది.కానీ వ్యవసాయయోతరభూమిగా మార్చడానికి గతంలో సంబంధిత యజమాని రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలోనే ఇందుకు సంబంధించిన ఫైలు కూడా ఆర్డీవోకు పంపారు.అయితే వ్యవసాయ భూమి సబ్ డివిజన్కు సంబంధించిన వివరాలు పొందుపరచకపోవడంతో సంబంధిత ఆర్డీవో భూ కన్వర్షన్ రికార్డులు కూడా వెనక్కి పంపినట్టు స్థానిక తహసిల్దారు షేక్ జరీనా చెప్పారు.అయితే ఇప్పటివరకు భూ కన్వర్షన్ సంబంధించిన అనుమతులు లేకపోయినప్పటికీ ఫామ్ హౌస్ యజమాని వ్యవసాయ భూమిలోనే కమర్షియల్ సంబంధించిన పనులు చేపట్టి కొనసాగించడం పట్ల స్థానికులు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే ఫామ్ హౌస్లో అంతర్గతంగా 15 నుంచి 20 అడుగుల వెడల్పుతో గ్రావెల్ రోడ్లు వేయడంతో పాటు 25 అడుగులతో ఫామ్ హౌస్ ప్లాట్లు వేయడం జరిగింది.ఇందులో ఎర్రచందనం చెట్లు పెంపకానికి శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలోనే సత్యవేడు టు ఊతుకోట ప్రధాన మార్గంలో చెన్నేరి వద్ద ఫామ్ హౌస్కు వెళ్లడానికి దాదాపు 50 అడుగుల వెడల్పుతో గ్రావెల్ రోడ్డును వేయడం జరిగింది.గ్రావెల్ రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాల సైతం తొలగించి వేరే చోటుకు మార్చడానికి స్వయంగా హౌసింగ్ శాఖ అధికారులే రంగంలో దిగారు.విద్యుత్ స్తంభాలు మార్చడానికి అవసరమైన ప్రతిపాదిత సొమ్మును ఫామ్ హౌస్ యజమాని చెల్లించాల్సి ఉంది.కానీ ఇక్కడ పరిస్థితి తద్భిన్నంగా మారింది. హౌసింగ్ శాఖ అధికారులే దాదాపు నాలుగు లక్షల రూపాయలను విద్యుత్ శాఖకు చెల్లించడంతో పెద్ద ఎత్తున విమర్శలు కూడా వినిపించాయి.అయితే ఇవేవీ కూడా హౌసింగ్ శాఖ ఖాతరు చేయకుండా రాజకీయ ఒత్తులకు తలొగ్గి విద్యుత్ శాఖ సిద్ధం చేసిన ప్రతిపాదిత సొమ్మును చెల్లించడం జరిగింది.ఈ క్రమంలోనే గ్రావెల్ రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ సిబ్బంది వేరేచోటికి మార్చారు.అయితే భూ కన్వర్షన్ కాకుండా ఆర్చీలు,నామ బోర్డు ఏర్పాటు చేస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు దీనిపై ప్రేక్షక పాత్ర వహించడం సర్వత్ర విమర్శలకు దారితీస్తోంది. వ్యవసాయయోతరభూమిగా మార్చకనే ఫామ్ హౌస్ భూపరిధిలో కమర్షియల్ సంబంధించిన పనులు చేపట్టడం పట్ల విమర్శలు వెలివెత్తుతున్నాయి.పైగా వ్యవసాయ భూమిలో కమర్షియల్ కు సంబంధించిన పనులు చేపట్టడానికి వీల్లేదు.తప్పనిసరిగా భూ కన్వర్షన్ పూర్తయిన తర్వాతనే ఫామ్ హౌస్లో అభివృద్ధి పనులు జరగాల్సి ఉంది.భూకన్వర్షన్ పై తగిన అనుమతులు పొందకుండా ఫామ్ హౌస్ పనులు జరగడంపై సంబంధిత తహసిల్దార్ షేక్ జరీనాను వివరణ కోరగా ప్రస్తుతానికి భూ కన్వర్షన్పై అనుమతులు రాలేదని, వ్యవసాయ భూమిని వ్యవసాయయోతరభూమిగా మార్చడానికి సంబంధించిన రికార్డులు ఆర్డీవోకు పంపడం జరిగింది అన్నారు.భూ కన్వర్షన్ అనుమతులు రాకుండా కమర్షియల్ కు సంబంధించిన పనులు ఫామ్ హౌస్లో జరగడానికి వీలు లేదన్నారు.

రైతులు మేలురకం విత్తనాలను కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర- తొట్టంబేడు: రైతులు మేలు రకం విత్తనాలే కొనుగోలు చేయాలని శ్రీకాళహస్తి ఏడీఏ రమేష్ రెడ్డి చెప్పారు. తొట్టంబేడు వ్యవసాయశాఖ కార్యాలయంలో సోమవారం రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ... రబీ సీజను ఆరంభం అవుతున్నందున వ్యవసాయానికి రైతులను సిద్ధం చేయాలన్నారు. విత్తనాలు, ఎరువులపై రైతులకు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది అవగాహన కల్పించాలని కోరారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో వ్యాపారుల నుంచి తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత మొలక శాతం పరీక్షించాలన్నారు. మొలకశాతం 80 దాటితే అవి మేలు రకం విత్తనాలుగా పరిగణించాలన్నారు. అంతకు తగ్గితే వాటిని నారు పోయకూడదని ఆయన సూచించారు. మేలు రకం విత్తనాలతో నారు పోయడం వలన పంట దిగుబడి బాగా ఉంటుందన్నారు. ఇక రైతులు నారు పోసే సమయంలో నీటి లభ్యత పరిగణనలోకి తీసుకోవాలని రమేష్ రెడ్డి కోరారు. ముఖ్యంగా తెలుగుగంగ ఆయకట్టు రైతులు ఇది గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కండలేరు జలాశయంలో డెడ్ స్టోరేజి మినహాయించి ప్రస్తుతం 3.35టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నందున సాగుకు ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు. రబీలో వర్షాలు ఎలా ఉంటాయో చెప్పలేమన్నారు. వర్షాలు బాగా కురిసి చెరువుల్లోకి నీరు చేరిన తరువాత దీర్ఘకాలిక పంటలు వేసుకుంటే బాగుంటాయని రైతులకు ఆయన సూచించారు. ఇక తొట్టంబేడు మండల పరిధిలో ఉన్న 15 రైతు భరోసా కేంద్రాల ద్వారా 3,200 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం ద్వారా నగటున 200 మెట్రిక్ టన్నుల ఎరువులు విక్రయించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ఉద్యోగులు ఈ బాధ్యత తీసుకోవాలన్నారు. పంటల సాగుబడికి సంబంధించి రైతులకు ఏవైనా అనుమానాలు వస్తే రైతు భరోసా కేంద్రాల సిబ్బంది నివృత్తి చేయాలని రమేష్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో తొట్టంబేడు మండల వ్యవసామశాఖ అధికారి సురేంద్రరెడ్డి, రైతు భరోసా కేంద్రాల ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రలే చంద్రబాబు బెయిల్ కు అడ్డంకులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: చంద్రబాబు రాక కోసం తెలుగు ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆ నాయకునికి రాజకీయ కుట్రల వల్లే న్యాయంగా రావాల్సిన బెయిల్ కూడా రాకుండా మనోవేదన కల్పిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా ఆరోపించారు. ఈ మేరకు తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జగన్ రెడ్డి కక్షసాధింపు పాలనపై ప్రింట్ చేసిన బుక్ లెట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ హైకోర్టులో సోమవారం చంద్రబాబుపై మూడు అక్రమ కేసుల్లో బెయిల్ పిటిషన్ కొట్టివేయడం రాజకీయ కుట్రలో భాగమేనని ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మించిన వారు లేరని విమర్శించారు. హైకోర్టులో చంద్రబాబునాయుడు బెయిల్ పిటిషన్ కొట్టివేయడంపై ఆయన స్పందించారు. తెలుగుదేశం పార్టీ విషయంలో వైకాపా సర్కార్ అనుసరిస్తున్న విధానాలకు సంబంధించిన బుక్ లెట్లను తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో .. ఆవిష్కరించారు. ఈ బుక్ లెట్లను తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ప్రజలకు చేరువ చేయాలని, సీఎం జగన్ అనుసరిస్తున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ప్రజలకు వివరించాలని శ్రేణులకు సూచించారు.. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న సీఎం జగన్మోహన్ రెడ్డి..,కేసుల మీద కేసులు బనాయిస్తూ..చంద్రబాబు నాయుడుని జైలుకే పరిమితం చేసి తన పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. స్కిల్ డెవలప్మెంట్లో అవకతవకలు జరిగాయన్న నెపంతో టిడిపి అధినేత చంద్రబాబుపై కేసు నమోదు చేయించి, అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేసిన సీఎం జగన్, మళ్లీ ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్, అంగళ్ళు కేసులను తెరమీదకు తెచ్చి, అందులో బాబును ఇరికించి, తీవ్ర ఇబ్బందులకు గురిచేయాలనేది జగన్ స్వార్ధ రాజకీయాలకు పరాకాష్టన్నారు. ఈ నేపథ్యంలో తాము కూడా వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రివర్స్ పాలనకు శ్రీకారం చుట్టి, ఏపీ అభివృద్ధిని ఎలా దెబ్బతీసిందో ప్రజలకు వివరిస్తామన్నారు. అంతేకాకుండా కుట్ర రాజకీయాలతో ప్రజాస్వామ్యాన్ని రాష్ట్రంలో ఎలా అపహాస్యం పాలు చేసిందో అనే విషయాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే జరగబోయే ప్రమాదాలను కూడా ఏపీ ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చెబుతామన్నారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి ఎలా ఇబ్బంది పెడుతున్నారో నగ్న సత్యాలను కూడా తెలుగు ప్రజలకు సాక్షాదారాలతో తెలియజేస్తామన్నారు. ఇప్పటికే బాబు రాక కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తోందని, వైకాపా ఎన్ని కుయుక్తులు పన్నినా చివరకు గెలిచేది న్యాయమేనన్నారు. ధర్మాసనాలపై తమకు విశ్వాసం ఉందని, ఏ తప్పు చేయని చంద్రబాబు కడిగిన ముత్యంలా, నిర్దోషిగా బయటకు వస్తారని నరసింహా యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి చేజర్ల మనోహరాచారి, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షులు పత్తిపాటి భారతి చౌదరి, 15వ డివిజన్ అధ్యక్షులు దాచేపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ ను అడ్డుకోవాలి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు, చిల్లకూరు మండలాల్లో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మైనింగ్ ను అరికట్టాలని గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి ఇంచార్జ్ పంటా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ విపరీతంగా జరుగుతుందన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను కూడా దౌర్జన్యంగా తీసుకొని సిలికా, గ్రావెల్, తెల్లరాయి మైనింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. వీటిపై ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ పూల చంద్రశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

విభిన్న ప్రతిభా వంతుల కొరకు ప్రత్యేక జాబ్ మేళా

విశాలాంధ్ర -చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సంచాలకులు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ నెల 11న తిరుపతి ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ ఆఫీసు కాంపౌండ్ శ్రీనివాస ఆడిటోరియం దగ్గర, తిరుపతి నందు ఈ జాబ్ మేళా నిర్వహించబడునని పేర్కొన్నారు. కావున విభిన్న ప్రతిభావంతులు జాబ్ మేళాను సద్వినియోగము చేసుకొనవలెనని తెలిపారు. పదవ తరగతి పాస్ అయిన వారు, 18 నుండి 30 సంవత్సరములలోపు వయస్సు కల్గి బధిరులు, అంధులు, శారీరక వికలాంగులు జాబ్ మేళా లో పాల్గొనవచ్చునని వివరించారు తదుపరి సమాచారము కొరకు 9392923884 ఫోన్ నెంబరును సంప్రదించాలన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

- డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మి

విశాలాంధ్ర-కార్వేటినగరం : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు ఓవరమని డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. సోమవారం కత్తెరపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచులు నవీన గుణవతి లోకనాథం నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కుమార్తె మాట్లాడుతూ ప్రతి పేదవారు ఆరోగ్యకరంగా ఉండాలని ఉద్దేశంతోనే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. కత్తెరపల్లిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జగనన్న సురక్ష నోడల్ అధికారి డాక్టర్ రవి రాజు ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, వైద్య అధికారులు డాక్టర్లు గోపీనాథ్, శృతి, భువనేశ్వరి, హేమశ్రీ, శశాంక్, హెచ్ఎం హేమారెడ్డి, ఉప సర్పంచ్ కుప్పయ్య, వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి, దాము, కార్యదర్శి జయచంద్ర, బిల్ కలెక్టర్ హరికృష్ణ, శేషాద్రి, ధనశేఖర్ వర్మ, సచివాలయ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

భూ ఆక్రమదారులపై వీఆర్వో ఫిర్యాదు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: విధి నిర్వహణలో ఉన్న వీఆర్వోపై భూ అక్రమదారులు మాటల యుద్ధానికి దిగి పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన ఘటన సోమవారం జరిగింది. మండలంలోని అళ్ళమడుగు రెవెన్యూ గ్రామ పరిధిలో మాకమాంబాపురం సమీపంలో ప్రభుత్వ భూమి చదును చేస్తున్నారని సమాచారం రావడంతో స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి సాంబశివా రెడ్డి అక్కడికి చేరుకున్నారు. కబ్జాకు గురవుతున్న స్థలంలో యనమలమంద దళితవాడకు చెందిన కొందరు వ్యక్తులు జేసిబి యంత్రాలతో చదును చేస్తున్నారు. ఈ క్రమంలో వీఆర్వో సాంబశివా రెడ్డి జేసిబి వాహనం ఆపేయాలని, పోలీస్ స్టేషన్‌కు తీసుకురావాలని జేసిబి డ్రైవర్‌కు చెప్పారన్నారు. అయితే డ్రైవర్ నిరాకరించి జేసిబి తీసుకెళ్లిపోయారని అన్నారు. అనంతరం ప్రభుత్వ భూమిలో జేసిబితో చదును చేయించుకుంటున్న ఆక్రమణ దారులు వీఆర్వో సాంబశివా రెడ్డి, వీఆర్ఏలపై దుర్భాషలాడారని, భౌతిక దాడికి ప్రయత్నించారని పేర్కొన్నారు. ఇదే విషయమై స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. విధి నిర్వహణ లో ఉన్న తమపై అసభ్య పదజాలం చేసి, విధులకు ఆటంకం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

మానవ హక్కుల ఆధ్వర్యంలో దారి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-పలమనేరు:జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సిల్క్ ఫారం వద్ద ఇరు వర్గాలకు ఉన్న దారి సమస్యను పరిష్కరించామని ఆ సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు పలమనేరు మున్సిపాల్టీకి చెందిన సిల్క్ ఫార్మ్ వద్ద సుమారు 40 సంవత్సరాల నుండి 25 కుటుంబాలు కూలి నాలి చేసుకొని జీవనోపాదులు సాగించే వారిని ఆ కుటుంబాల వారు త్రాగునీరు హ్యాండ్ బోర్ వద్దకు 4 అడుగులు స్థలాన్ని కేటాయించి రాకపోకల కోసం ఉపయోగించుకునే వారిని సదరు స్థలాన్ని అక్కడే నివాసం ఉన్న చలపతి కొద్ది రోజుల క్రితం అడ్డగించడంతో మనస్పర్ధాలు లొచ్చి గొడవలు పడ్డారన్నారు. ఈ విషయాన్ని బాధితులు మానవ హక్కుల సంస్థ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన నాయకులు పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు ఇరువురుతో చర్చలు జరిపిన అనంతరం క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించిన పిమ్మట రాజీ కుదిరించి దారికి అడ్డముగా వేసిన రాళ్లను వారి ద్వారానే తొలగించి భవిష్యత్తులో ఎటువంటి గొడవలు రానివ్వకుండా ఐక్యమత్యంతో అన్నదమ్ముల్లాగా కొనసాగాలని సూచించడం జరిగిందన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా ప్రాణాలైనా అర్పిస్తాం:మాజీ ఎంపిపి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోసం ప్రాణాలైనా అర్పిస్తాం చంద్రబాబు నాయుడుని కాపాడుకుంటాం అని పెనుమూరు మాజీ ఎంపీపీ హరిబాబు నాయుడు అన్నారు. గంగాధర నెల్లూరులో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో 28వ రోజు రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా హాజరైన నేతలు జయశంకర్ నాయుడు స్వామి దాస్ చంగ్రాయ్ యాదవ్ లోకనాథరెడ్డి కృష్ణమూర్తి నాయుడు లు మాట్లాడుతూ అక్రమ అరెస్టుతో టిడిపి ప్రభంజనాన్ని ఎవరు అడ్డుకోలేరన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు సభలకు నారా లోకేష్ యువ గళం కార్యక్రమాలకు అశేష ప్రజానీకం హాజరు కావడంతో తట్టుకోలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడుతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఈ అక్రమ కేసులకు టిడిపి శ్రేణులు కార్యకర్తలు నాయకులు భయపడే ప్రసక్తే లేదన్నారు.త్వరలో చంద్రబాబు నాయుడు బయటకు వస్తారని అన్నారుస్థానిక టిడిపి నేతలు ఓటర్ లిస్ట్ ను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి దొంగ ఓట్లు చేర్చకుండా టిడిపి సానుభూతి ఓట్లను తొలగించకుండా ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నేతలు మహిళా నేత గాయత్రి పాల్గొన్నారు.

వినాయక స్వామి మహాలడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్న చరణ్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు 2023 వ సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల ముగించుకొని స్వామివారి 21 రోజుల, 21 కేజీల మహా లడ్డు ప్రసాదాన్ని ఆస్థాన మండపం నందు బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలం నందు ఒక లక్ష ఇరవై 8 వేల రూపాయలకు లడ్డు మహాప్రసాదాన్ని కైవసం చేసుకున్న అగరంపల్లికి చెందిన చరణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హేమమాలిని, హరి మాధవరెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, రవి, శ్రీధర్ బాబు, టెంపుల్స్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్, ఆలయ ఉభయ దారులు, మాజీ చైర్మన్ జగన్నాథరెడ్డి, మాజీ స్థానిక సర్పంచ్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడుకనం మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం 81 ఉప్పరపల్లి గ్రామం గురుకానివారిపల్లి అటవీ ప్రాంతం లో ఉన్న జిల్లేడుకనం లో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయం పురాతన కాలం నుండి ఈ ప్రాంతంలో శివలింగం ఉండగా పూజారి వీరభద్ర స్వామి చిన్న ఆలయం నిర్మించడం జరిగింది. పరిసర ప్రాంతం లో ఉన్నప్రజలు ప్రతి సోమవారం స్వామి వారికి పూజలు జరుగుతూ ఉంటాయి. శ్రీ మల్లికార్జున స్వామి కి పూజారి వీరనాద్ర స్వామి ప్రత్యేక అభిషేకం చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పూజారి వీరబద్ర స్వామి మాట్లాడుతూ ఇక్కడ వెలసిన స్వామి వారు చాల మహిమ గల స్వామి అని అదేవిధంగా భక్తుల కోర్కెలు తీర్చేవారు అని తెలిపారు.

లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు తెదేపా నాయకులుఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం : మండలం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అయ్యప్పగాని పల్లి గ్రామంలో గత వారం అనారోగ్యంతో మృతి చెందిన లక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు తెలుగు దేశం పార్టీ నాయకులు ఏ. గంట్ల రెడ్డి మరియు సురేష్ తదితరులు తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు పది వేల రూపాయల నగదును అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మమ్మ మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించడం జరిగిందని అనంతరం వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందని పేర్కొన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించకుంటే ప్రభుత్వ పతనం తప్పదు

సిపిఐ ,సిపిఎం, రైతు సంఘం నేతల ధ్వజం

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను మునుపెన్నడూ లేని విధంగా విపరీతంగా పెంచి ప్రజలపై భారం వేసిందని వచ్చే ఎన్నికల్లో ప్రజానీకం ఈ ప్రభుత్వాన్ని సాగనంపడం తథ్యమని వామపక్ష నేతలు,రైతు సంఘం నాయకులు స్పష్టం చేశారు. సోమవారం వామపక్ష పార్టీల పిలుపుమేరకు విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద సిపిఐ, సిపిఎం ,రైతు సంఘం నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం, జిల్లా కార్యదర్శులు ఎస్ .నాగరాజన్, వి.గంగరాజు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి. జనార్దన్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వద్ద 0.5 శాతం అదనపు అప్పు కోసమే విద్యుత్ సంస్కరణలను అమలుపరుస్తూ ట్రాన్స్ఫార్మర్స్, సబ్ స్టేషన్లను ప్రవేట్ పరం చేయడం వలనే విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం జరుగుతుందోదని ఆరోపించారు. గృహ విద్యుత్తు ప్రతి నెలా బిల్లులు అమాంతంగా పెరిగిపోతున్నాయని దానితో ప్రజానీకం చెల్లించలేక లబోదిబో మనే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లులలో సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, ఇంధన సుంకం, సర్ చార్జీల పేరుతో నెలనెలా ప్రజలపై బారాలు పెడుతున్నారన్నారు. రైతాంగంకు ఇచ్చే ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకే వ్యవసాయం మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. వాటిలో కూడా కమిషన్లు కొట్టేందుకే 3500 మీటర్ ను 25 వేలకు కొనుగోలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపు వలనే ప్రజాగ్రహానికి గురై అధికారం కోల్పోవాల్సి వచ్చిందని ఈ ప్రభుత్వానికి కూడా ఇక నూకలు చెల్లినట్లేనని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమం వారం పాటు నిర్వహించ నున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి సి గోపీనాథ్, సిపిఎం జిల్లా నాయకులు పి. చైతన్య, సిపిఐ నేతలు దాసరి చంద్ర ,రఘు, విజయ గౌరీ, రమాదేవి , జమీలబి, కుమారి,లతా, చంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం అర్జీలు రీ-ఓపెన్ కాకుండా చూడాలి: కలెక్టర్

విశాలాంధ - చిత్తూరు : జగనన్నకు చెబుదాం స్పందనలో ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత సమయం లోపు పరిస్కారించుటకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జేసి.పి.శ్రీనివాసులు, డిఆర్వో ఎన్. రాజశేఖర్ జడ్పీ సీఈఓ ఎం.ప్రభాకర్ రెడ్డిలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు తహసిల్దార్లు ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జగనన్నకు చెబుదాం స్పందనలో ప్రజలు సమస్యలకు సంబంధించి రీ-ఓపెన్ కాకుండా పరిష్కరించాలని, పరిష్కారం కానీ వాటికి సంబంధించి ఎందుకు పరిస్కారం కాలేదన్న విషయాన్ని అర్జి దారునికి వివరించాలన్నారు.ఏ పి సేవ లకు సంబంధించి ఆర్డీవోలు, తహశీల్దార్ల ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికపుడు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. మీ సేవ లో పేమెంట్ కు సంబంధించి పెండింగ్ లేకుండా ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికపుడు ఉన్న పైకం ను ప్రభుత్వ ఖాతాకు జమచేయలన్నాను. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా వివిధ రకాల సర్ చార్జీల కు సంబంధించి ఆన్ లైన్ ద్వారా తీసుకునేలా డిజిటల్ అసిస్టెంట్లకు ఆదేశాలు ఇవ్వాలని ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. ఓటిఎస్‌కు సంబంధించి పెండింగ్ లేకుండా వచ్చే వారంలోగా పెండింగ్ ఉన్న వాటిని పూర్తిచేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జగనన్న చేదోడు పథకానికి సంబంధించి ఈ కేవైసీ పూర్తి చేయాలని బార్బర్లు, టైలరింగ్,బట్టల వాషింగ్ సంబంధించి అర్హులైన కొత్త వారి నుండి దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా అప్ లోడు చేసేటపుడు డిజిటల్ అసిస్టెంట్లు తగిన జాగ్రత్తలు తీసుకోనేలా ఎంపిడిఓలు వారికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈకేవైసికి సంబంధించి ఇంకా జిల్లాలో 32 వేలు పెండింగ్ ఉన్నాయని వాటిని వచ్చే వారం లోగా పూర్తి చేయాలని తహశీల్దార్లు, ఎంపిడివోలు, విఆర్వోలను ఆదేశించారు. పంచాయితీ డెవలప్మెంట్ ఇండెక్స్ సంబంధించి జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో డివిజన్ మానిటరింగ్ కమిటీ మరియు మండల లెవల్ డేటా వ్యాలీడేషన్ కమిటీ వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమాలకు డివిజన్ మరియు మండల స్థాయి అధికారులందురు హాజరు కావాలన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు పలమనేరు డివిజన్ కి సంబంధించి మదర్ తెరిషా ఇంజినీరింగ్ కళాశాల పలమనేరు నందు మరియు కుప్పం డివిజన్ సంబంధించి మధ్యాహ్నం 2.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయం కుప్పం నందు, నగరి డివిజన్ కు సంబంధించి ఉదయం 10 గంటలకు వెలుగు కార్యాలయం నగిరి నందు చిత్తూరు డివిజన్ కు సంబంధించి మధ్యాహ్నం 2.30 గంటలకు జడ్పీ మీటింగ్ నందు శిక్షణ కార్యక్రమంలో ఉంటాయని తెలిపారు. పలమనేరు, కుప్పం డివిజన్లకు సంబంధించి జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు, నగిరి డివిజన్లకు సంబంధించి డిపిఓ లక్ష్మి పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. గ్రామస్థాయి వ్యాలీడేషన్ డేటాను ఈనెల 14 లోపు, మండల స్థాయి వ్యాలిడేషన్ డేటాను 21 లో పూర్తి చేయాలని ఆదేశించారు. పిడిఐ డేటా నమోదు చేయు అంశాలన్నియు జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయి ప్రగతికి నిదర్శనం మరియు భవిష్యత్తులో గ్రామ స్థాయి నందు జరుగు అన్ని శాఖల కార్యక్రమాలకు ఈ డేటాను పరిగణలోనికి తీసుకోవడం జరుగుతుంది, కావున సదరు డేటాను సక్రమంగా అప్లోడ్ చేయాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు బాధ్యతన్నారు. డివిజన్ మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను తప్పనిసరిగా తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు.మండల కేంద్రాలందు అదనముగా 300 గృహాలు, మున్సిపాలిటీ పరిధిలో 500 గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వ భూములను వెంటనే పరిశీలించాలని తహశీల్దార్లను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ఏదైనా ప్రవేట్ కంపెనీ ద్వారా ఇన్ఫ్రాస్ట్రక్షన్ ఏర్పాటు చేసి సుమారు వంద నుండి 150 మంది యువతకు వివిధ రంగాలలో శిక్షణ ఇప్పించే కార్యక్రమాన్ని ఈ నెల 16 న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని దీనికి సంబంధించి ఐటిఐ, డిగ్రీ కళాశాలలను గుర్తించాలని ఆర్ డి ఓ లు,తహశీల్దార్లు, ఎంపిడివోలు సమన్వయం చేసుకొని స్థానిక ప్రజాప్రతినిధుల కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ భవాని, హౌసింగ్, డిఆర్డిఎ, డ్వామా, డిఆర్డీఏ పిడిలు పద్మనాభం, తులసి, గంగాభవాని, డీఎస్ఓ శంకరన్,పశుసంవర్ధక శాఖ జెడి.ప్రభాకర్,డిపిఓ లక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి డాక్టర్ రాజ్యలక్ష్మి, బిసి సంక్షేమ శాఖ రబ్బానీ బాషా,ఉద్యాన శాఖ, మధుసూదన్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, పట్టు పరిశ్రమ శాఖ డిడి శోభారాణి, ఎస్ ఈ పంచాయతీ రాజ్ చంద్రశేఖర్ రెడ్డి డియల్డీవు ఉమాదేవి సంబంధింత శాఖల అధికారులు పాల్గొన్నారు.

టీటీడీ పారిశుద్ధ్య కార్మికుల జీతాలు పెంపు

- తిరుమలలో రూ.18 కోట్లతో శాశ్వత క్యూలైన్ నిర్మాణం - తిరుపతిలోనూ పారిశుద్ధ్య బాధ్యత చేపట్టాలని నిర్ణయం - టీటీడీ ధర్మకర్తల మండలి చైర్మన్ భూమన వెల్లడి

విశాలాంధ్ర - తిరుమల :గత కొన్నేళ్లుగా చాలీచాలని జీతాలతో పారిశుద్ధ్య పనులు నిర్వర్తిస్తున్న టీటీడీ ఎఫ్ఎంఎస్ కార్మికుల జీతాలను రూ.12 వేల నుండి రూ.17వేలకు పెంచాలని టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. దీంతో 5 వేల మంది కార్మికులకు లబ్ది చేకూరనుంది. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి.తిరుపతిలోని అలిపిరి వద్దగల సప్తగోప్రదక్షిణ మందిరంలో అనునిత్యం శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హెూమం నిర్వహించాలని నిర్ణయం. శ్రీ లక్ష్మీ శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల వేతనాలను ఇకనుంచి ప్రతి సంవత్సరం 3 శాతం పెంచేందుకు ఆమోదం. తద్వారా దాదాపు 6,600 మంది ఉద్యోగస్తులకు లబ్ది చేకూరుతుంది. అలాగే కార్పొరేషన్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఎవరైనా ఏకారణం చేతన్కెనా అకాలమరణం పొందిన యెడల రూ.2 లక్షల నష్టపరిహారం వారి కుటుంబ సభ్యులకు అందించేందుకు ఆమోదం. ఇఎస్ఐ వర్తించని శ్రీ లక్ష్మీ శ్రీనివాసా మ్యాన్‌పవర్ కార్పొరేషన్ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ వర్తింపచేసేందుకు ఆమోదం. దీని వలన దాదాపు 1500 మంది ఇఎస్ఐ వర్తించని ఉద్యోగస్తులకు లబ్ది చేకూరుతుంది.తన మధురమైన కంఠం ద్వారా అన్నమాచార్య సంకీర్తనలకు విశేష ప్రాచుర్యం కల్పించిన టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్‌కు పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయం.తిరుమలలో వేలాది మంది సామాన్య భక్తులు గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి ఔటర్ రింగ్ రోడ్డుపైన సరైన వసతులు లేని తాత్కాలిక క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉంటున్నారు. వీరి సౌకర్యార్థం రూ.18 కోట్లతో శాశ్వత క్యూలైన్లు, ఫుడ్ కౌంటర్లు, టాయిలెట్లు మరియు నారాయణగిరి విశ్రాంతి గృహం సర్కిల్, ఆళ్వార్ ట్యాంకు రోడ్డు సర్కిల్ వద్ద రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు పరిపాలన అనుమతికి ఆమోదం.తిరుమల మొదటి ఘాట్ రోడ్‌లో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుండి మోకాలిమెట్టు వరకు రోడ్డు పక్కన నడిచే భక్తులు ఎండకు, వర్షానికి ఇబ్బందులకు గురికాకుండా రూ.2.81 కోట్లతో నడకదారి షెల్టర్లు నిర్మాణానికి టెండర్లు ఆమోదం.యాత్రికులకు నాణ్యమైన భోజనాన్ని తక్కువ ధరకు అందించే ఉద్దేశంతో తిరుమలలో ఎపి టూరిజం సంస్థ ఒక క్యాంటీన్ నిర్వహిస్తోంది. అదేవిధంగా అన్నమయ్య భవనం, నారాయణగిరి క్యాంటీన్లలో భక్తులకు భోజనం తక్కువ ధరకే ఇవ్వాలని గతంలోనే నిర్ణయించడం జరిగింది. ఒక గ్రామంగా ఉన్న తిరుపతి శ్రీవారి దయతో నగరంగా అభివృద్ధి చెందింది. దూరప్రాంతాల నుండి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం తిరుపతిలోని ముఖ్య రహదారులన్నీ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మరమ్మతులు, నిర్వహణకు టీటీడీ బాధ్యత తీసుకుంది. ఇక్కడ టీటీడీకి చెందిన ఆలయాలతోపాటు టీటీడీకి సంస్థలు, వసతి సముదాయాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని గుర్తించి పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతను టీటీడీ చేపట్టాలని నిర్ణయం. ప్రయివేటు సంస్థలన్నీ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా అభివృద్ధి పనులు చేస్తున్న విషయం తెలిసిందే. టీటీడీ కూడా తన సామాజిక బాధ్యతగా వేలాది మంది భక్తులు వచ్చే తిరుపతి పట్టణాన్ని కూడా అభివృద్ధిపరచాల్సిన బాధ్యత మనపై ఉంది. కాబట్టి ప్రతి సంవత్సరం టీటీడీ బడ్జెట్‌లో ఒక శాతం తిరుపతి అభివృద్ధికి ఖర్చు పెట్టాలని నిర్ణయం.ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రోడ్డు సామర్థ్యం సరిపోనందున ఆకాశగంగ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రూ.40 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించేందుకు పరిపాలన అనుమతికి ఆమోదం.తిరుమలలో వరాహస్వామి విశ్రాంతి గృహం వద్ద అధిక ట్రాఫిక్ దృష్ట్యా భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనాల రద్దీని పూర్తిగా మళ్లించేందుకు రూ.10.80 కోట్లతో వరాహస్వామి విశ్రాంతి గృహం నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు నాలుగు లైన్ల రోడ్డు, ఫుట్‌పాత్, డ్రైయిన్లు, వీధి దీపాలు, సైన్‌బోర్డులు ఏర్పాటుకు ఆమోదం. దీని వలన ఈ ప్రాంతంలోని యాత్రికులకు ట్రాఫిక్ సమస్య తీరుతుంది. టీటీడీ పాఠశాలల్లో చదువుతున్న 3,259 మంది విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు 2023-24 విద్యా సంవత్సరం నుండి టీటీడీ మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోంది. గతంలో ఇస్కాన్ సంస్థ సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేసి సమీపంలోని టీటీడీ కళాశాలల హాస్టళ్ల నుండి పాఠశాలలకు మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేస్తోంది. అన్నం, సాంబారు, కూర, రసం, చట్నీ, పెరుగు లేదా మజ్జిగను మెనుగా దిట్టాన్ని నిర్ణయించింది. ఇందుకుగాను సంవత్సరానికి రూ.2.63 కోట్లకు పైగా వ్యయం చేయడానికి ఆమోదం. టీటీడీ కల్యాణ మండపాల్లో వివాహాలు జరిపే సమయంలో డిజె పాటలు కాకుండా భక్తిగీతాలతో మాత్రమే సంగీత విభావరి నిర్వహించుకోవాలని నిబంధన విధించడం జరిగింది. దూరప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు తమ బస్సులు, ఇతర వాహనాలను అలిపిరిలో పార్క్ చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అలిపిరిలో ప్రస్తుతం 130 వాహనాలను పార్క్ చేసేందుకు 2.47 ఎకరాలు మాత్రమే అందుబాటులో ఉంది. రోజురోజుకూ పెరుగుతున్న యాత్రికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 156 బస్సులు, 683 కార్లు/జీపులు, 1325 ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా, 7 అదనపు టాయిలెట్లు, యాత్రికులు వంట చేసుకునేందుకు అనువుగా మూడు షెడ్లు నిర్మాణానికి మరో 11.34 ఎకరాలు అభివృద్ధి చేసి, ఇక్కడ బిటి రోడ్లు, భూదేవి కాంప్లెక్సు వద్ద దర్శనటోకెన్లు పొందే భక్తులకు క్యూలైన్లు, లైటింగ్ తదితర వసతులు కల్పించేందుకు రూ.21.60 కోట్లతో పరిపాలన అనుమతికి ఆమోదం.ఈ సమావేశంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, కమిషనర్ సత్యనారాయణ, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

సర్పంచులచే పలువురికి సన్మానం

విశాలాంధ్ర - కార్వేటి నగరం : డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మిని ముక్కరవారిపల్లె సర్పంచ్ గుణవతి లోకనాథ నాయుడు కత్తెరపల్లి సర్పంచ్ నవీనాలు శాలువల కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వైద్యాధికారులను, ఎంపీడీవో మోహన్ మురళిని, హెచ్ఎం హేమరెడ్డిని ఎంపీపీ లతా బాలాజీ శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుప్పయ్య, వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిండి వంటలు బెష్

విశాలాంధ్ర - కార్వేటినగరం : అంగన్వాడి కార్యకర్తలు ఏఆర్ ఫోటో చేసిన పిండివంటలు బేస్ గా ఉందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం కత్తెరపల్లిలో ఏర్పాటు చేసిన స్టాలన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన బాలమృతంతో తయారు చేసిన వంటలు చాలా బాగుందని పేర్కొన్నారు. పలువురు రుచి చూసి తినడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు నవీన,గుణవతి, లోకనాథం నాయుడు, కుప్పయ్య,పద్మనాభరెడ్డి, సూపర్వైజర్లు ఇందిరా పాల్గొన్నారు.

కమ్మనపల్లిలో క్రికెట్ టోర్నీ

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లి గ్రామ సరిహద్దున ఉన్నటువంటి మైదానంలో గత మూడు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్నది. ఈ టోర్నీకు బైరెడ్డిపల్లి మండలంలో ఆసక్తిగా ఉన్నటువంటి యువకులు 10 టీమ్ లుగా ఏర్పడి టోర్నీ ఆడుతున్నారు. మొత్తం 5 రోజులు ఈ టోర్నమెంట్ జరిగేలా,ఇదే దిశలో మొదటి బహుమతి రూ.35000,రెండవ బహుమతి రూ.20000గా నిర్ణయించారు. క్రికెట్ టోర్నీను సోమవారం పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు భువనచంద్ర గౌడు వీక్షించి క్రీడాకారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా భువనచంద్ర గౌడు మాట్లాడుతూ ఆటను సమనత్వంగా తీసుకొని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ఆటను ఆటలాగా తిలకించాలని కోరారు. ఆటలో మీ నైపుణ్యాన్ని ప్రదర్శించి నిర్ణయించిన బహుమతిని మీ స్వతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఎందుకు ఓటు వేయాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : నారా చంద్రబాబు నాయుడు కి ఎందుకు వెయ్యాలో చెప్పాలని మంత్రి సీఎం నారాయణస్వామి చంద్రబాబు నాయుడిని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరు లతో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఏం చేశారని ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి నేను అభివృద్ధి చేసి ఉంటే ఓట్లు వేయాలని స్పష్టంగా అడుగుతున్నారన్నారు.14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఎస్సీలకు, బీసీలకు, మైనార్టీలకు ఏం చేశారో చెప్పాలని కోరారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి విద్యకు, వైద్య పెద్ద పీట వేశారని వివరించారు. కార్వేటినగరంలో 6 పడకల నుండి 50 పడకల మంజూరు చేయడం జరిగిందని వివరించారు. నియోజకవర్గంలో దాదాపుగా 150 కోట్లు పైగా అభివృద్ధి పనులు జరిగిందని పేర్కొన్నారు.

స్పందనకు 386 అర్జీలు

విశాలాంధ్ర -చిత్తూరు: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన లో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డి.ఆర్.ఓ ఎన్. రాజశేఖర్ తో, కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో భాగంగా మొత్తం386 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా డి.ఆర్.ఓను మరియు జిల్లా అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన దొంగకు జైలుశిక్ష

విశాలాంధ్ర - కుప్పం :కుప్పం మండలం తంబిగానిపల్లి గ్రామనికి చెందిన దామోదరం పల్సర్ మోటార్ సైకిల్ దొంగతనం జరిగిందని కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు అని, పలమనేరు ఎస్.డి.పి.ఓ ఆదేశాల మేరకు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి, ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి మోటార్ సైకిల్ ను దొంగతనం చేసిన ముద్దాయి కుప్పం టౌన్‌కి చెందిన అబ్జల్‌గా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండుకు తరలించామని, జే.ఎఫ్.ఎం.సి కోర్టులో ముద్దాయి అబ్జల్ కి 10 నెలలు జైలు శిక్ష విధించారని అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్ అన్నారు. ఈ కేసును ఛేదించేందుకు ప్రత్యేక టీంలో సబ్ ఇన్స్పెక్టర్ కే.బి. శివకుమార్ సిబ్బంది పాల్గొన్నట్లు ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్ తెలిపారు.

అనూహ్య రెడ్డిని సన్మానించిన యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక పట్టణానికి చెందిన ఎండోమెంట్ అధికారి భాస్కర్ రెడ్డి కుమార్తె అనూహ్య రెడ్డి ఇటీవల ఈ మానస్ పాఠశాలలో 10వ తరగతి ఇంటర్ హైదరాబాదులో డిగ్రీ వాణి కళాశాలలోబీకాం కంప్యూటర్స్ చదివింది. ఎం ఏ సైన్స్ పొలిటికల్ ఎస్వీ యూనివర్సిటీ తిరుపతిలో ఆమె చదివింది. అనంతరం కనెక్ట్ టెట్ ఎస్ ఏ కామిటిషన్ జి 20 సదస్సులో సౌత్ ఇండియాలోనే ప్రథమంగా నిలిచింది. ఈ బాలికను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లి ఆ బాలికను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ విషయాన్ని తెలుసుకున్న యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చెంగారెడ్డి ఆధ్వర్యంలో ఆమెకు సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగి వేమారెడ్డి ట్రస్ట్ అధ్యక్షులు చెంగారెడ్డి, నక్కపల్లి,భాస్కర్ రెడ్డి, కొండారెడ్డి,డాక్టర్ బాలాజీ,జయప్రకాశ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,కృష్ణారెడ్డి, యోగి వేమారెడ్డి ట్రస్ట్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచిన టీటీడీ

ధన్యవాదాలు తెలిపిన ఏఐటీయూసీ

విశాలాంధ్ర -తిరుపతి : టీటీడీలో కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచిన టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఏఐటీయూసీ విప్లవ ధన్యవాదాలు తెలియజేస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రాధాకృష్ణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీలో పనిచేస్తున్న టీటీడీ కాంటాక్ట్ కార్మికుల వేతనాలు5000రూ పెంపు చేస్తూ బోర్డులో తీర్మానం చేయడం గతంలో చైర్మెన్ ఇచ్చిన హామీని అమలుపరచడం చాలా శుభ పరిణామం అని టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు దసరా కానుకగా వారి కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొంటుందని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఏఐటియుసి సంపూర్ణంగా అభినందిస్తుందన్నారు. అలాగే టిటిడిలో పనిచేస్తున్న ఇతర కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా చైర్మెన్ చొరవ తీసుకోవాలన్నారు. ఇదే తీరుగా ప్రభుత్వం కూడా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు, స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లలో సాధారణ బోగీలు పెంచాలి:ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎక్స్ ప్రెస్ రైళ్లలో సాధారణ భోగీలు పెంచాలని అఖిల భారత యువజన సమాఖ్య నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు సోమవారం శ్రీకాళహస్తి రైల్వేస్టేషన్ లో స్టేషన్ మాస్టర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. కొవిడ్ తరువాత ఎక్స్ ప్రెస్ రైళ్లలో సాధారణ భోగీలు చాలా తగ్గించి వేయడం వలన పేద, మధ్య తరగతి ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను రైల్వే అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా వందేమాతరం రైళ్లలో ఛార్జీలు తగ్గించాలని వారు కోరారు. సౌకర్యం పేరుతో ఛార్జీలు పెంచడం మంచిది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తొండు మల్లికార్జున్, పూల సాయి, సుధాకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

నరసమ్మ నాయుడు పల్లెలో చేయి చేయి కలుపుదాం

విశాలాంధ్ర- వెంకటగిరి : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ చేయి చేయి కలుపుదాం - చంద్రన్నకు మద్దతు పలుకుదాం అనే కార్యక్రమం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగాసాయంత్రం 5:00 గంటలకు నర్సనాయుడుపల్లిలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీరాముడు మందిరంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆయురారోగ్యాలతో ఉండాలని త్వరగా విడుదల కావాలని స్వామివారిని కోరుకొని స్థానిక టీడీపీ నాయకులతో, ప్రజలతో,కార్యకర్తలతో, కలిసి గ్రామం అంతా తిరిగి ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరించి, బాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసే ధ్యేయంగా పనిచేయాలని డాక్టర్ మస్తాన్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు డాక్టర్ మస్తాన్ యాదవ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకించండి: బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: చంద్రబాబునాయుడు అరెస్టును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం లింగమనాయుడుపల్లి పంచాయతీ దొమ్మర మిట్ట, దాసరిమిట్ట గ్రామాల్లో సోమవారం 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రూ.లక్ష కోట్లు తిన్న రాబందు దర్జాగా తిరుగుతున్న పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందన్నారు. చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టినంత మాత్రాన ప్రజాదరణ కోల్పోరన్నారు. చంద్రబాబుకు రోజురోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. అభివృద్ధి చేయాలనే ఆశయంతో ప్రజల కోసం ఆరాట పడుతూ ఉంటే జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక ఓటమి భయంతో అక్రమ కేసులు పెట్టి అణచి వేయాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ఘట్టమనేని శంకర్ నాయుడు నిర్వహించారు. ఇందులో తొట్టంబేడు మండలం అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రావిళ్ల మునిరాజానాయుడు, మాజీ మార్కెట్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టీఎన్టీయూసీ మండల అధ్యక్షులు చింత గింజల సునీల్ , నాయకులు వినోద్, పాపయ్య, చిన్న రంగయ్య, కే రమణయ్య, గంధం శ్రీనివాసులు, సాయి నాయుడు, వినయ్, ప్రవీణ్ చౌదరి, మాజీ ఆయకట్టు అధ్యక్షులు ఉన్నం గోవర్ధనాయుడు, మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలను కబళిస్తున్న జగన్: టీఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ప్రత్యర్థులను అణచివేయడానికి, ప్రకృతి సంపదను కొల్లగొట్టి తన వారికి దోచిపెట్టడానికి రాజ్యాంగ వ్యవస్థలను కబళిస్తున్నాడని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య నేతలు ఆరోపించారు. చంద్రబాబునాయుడుపై బనాయించిన అక్రమ కేసులకు నిరసనగా సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి హేమంత్ రాయల్ మాట్లాడుతూ ఏపీలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పనులకు పరాకాష్టగానే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమ కేసులలో ఇరికించి పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. రాజ్య పాలకుడికి ఉండవలసిన లక్షణాలు ఒక్కటి కూడా జగన్మోహన్ రెడ్డికి లేవన్నారు. ధర్మాన్ని విస్మరించిన అహంకార పూరితుడైన జగన్ కు ప్రజలు తగిన సమయంలో గుణపాఠం చెబుతారన్నారు. ఈ దీక్షలకు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరధాచారి, గాలి చలపతి నాయుడు, రెడ్డివారి గురవారెడ్డి మద్దతు తెలిపారు.

కుమ్మరగుంటలో నిర్మించే మురికి నీటిని శుద్ధి ప్లాంట్ మాకొద్దు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణం 4 వ. వార్డు కుమ్మర గుంటలో నిర్మించ తలపెట్టిన మురుగు నీటిని శుద్ధి చేసే ప్లాంట్ నిర్మాణము ను రద్దు చేయమని స్థానిక గిరిజనులు ఈరోజు స్పందన కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటగిరి పట్టణం 4వ వార్డు కుమ్మరగుంటలో గిరిజనులు, ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా నివసిస్తుంటారని అలాగే శ్రీ దత్తాత్రేయ గుడి ఆశ్రమం పక్కనే గిరిజన పిల్లలు చదువుకునే అంగన్ వాడి స్కూలుకు ఎలిమెంటరీ స్కూలుకు అతి సమీపంలో ఈ మురుగు నీటి శుద్ధి ప్లాంటును నిబంధనలకు విరుద్ధంగా నిర్మించ తలపెట్టినారని జనావాసాల మధ్య ఈ ప్లాంటు ను నిర్మించకూడదని ఈ ప్లాంట్ ద్వారా వెంకటగిరి పట్టణంలోని మొత్తం మురుగునీటిని పైపుల ద్వారా తీసుకుని వచ్చి అనేక కెమికల్స్ వేసి ఇక్కడ శుద్ధి చేస్తారని తద్వారా కలుషితమై చుట్టుపక్కల అనేకమంది ఇబ్బందులు పడతారని తక్షణమే ఈ ప్లాంట్ నిర్మాణము చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు స్థానిక గిరిజనులు వినతి పత్రం సమర్పించారు.

చంద్రబాబుకోసం పొంగళ్ళు పెట్టిన నారావారిపల్లి ఎస్సీ కాలనీ వాసులు

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం నారావారిపల్లి ఎస్సీ కాలనీలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులు నిరసిస్తూ జైలు నుంచి త్వరగా బయట రావాలని కోరుకుంటూ కాలనీవాసులు మాతమ్మకు పొంగళ్ళు పెట్టారు. నారావారిపల్లె ఎస్సీ కాలనీ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు మాతమ్మ పొంగలితో వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాలనీలో ఉన్న మాతమ్మ గుడికి వచ్చి పొంగళ్ళు పెట్టుకుని చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటపడాలని అమ్మవారిని వేడుకున్నారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ మా నాయకుడు మాగ్రామ ముద్దు బిడ్డ నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులు అన్ని తప్పుడు కేసులు అని అతను ఎటువంటి తప్పు చేయడని రాజకీయంగా ఎదురుకోలేకనే కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్,లతీష్ ,నారా సుబ్రమణ్యం నాయుడు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే

వైద్య పరీక్షలు, వైద్య శిబిరాలలో ఓపీలు సక్రమంగా నిర్వహించాలి -నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇంటింటి సర్వే, వైద్య పరీక్షలు, వైద్య శిబిరాలలో ఓపీలు, రెఫరల్ లు సక్రమంగా నిర్వహించాలని, స్పందన జెకెసి, గడప గడపకు మన ప్రభుత్వం పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వెంకట రమణ రెడ్డి ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నందు అన్ని మండలాల ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్లు, తసిల్దార్లు, వైద్య ఆరోగ్య శాఖ తదితర సంబంధిత అధికారులతో జగనన్న ఆరోగ్య సురక్ష, స్పందన జగనన్నకు చెబుదాం అర్జీలు పరిష్కారం, గడప గడపకు మన ప్రభుత్వం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇంటింటి సర్వేలో, వైద్య పరీక్షల నిర్వహణ ప్రగతిలో వెనుకబడి ఉన్న చిల్లకూరు, సూళ్లూరుపేట, ఓజిలి, నాయుడు పేట మండలాలు, తిరుపతి అర్బన్ తదితర ప్రాంతాల్లో ఏఎన్ఎం, ఎంఎల్హెచ్పీ లను సమన్వయ పరచి సంబంధిత డాక్టర్లు, అధికారులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్య శిబిరాలలో ఓపీ గ్రామీణ ప్రాంతాల్లో 350 మందికి తక్కువ కాకుండా, పట్టణ ప్రాంతాల్లో 600 మందికి తగ్గకుండా ఉండాలని ఎంతో శ్రద్ధ పెట్టి బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. అలాగే ప్రత్యేక వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్స కొరకు రెఫరల్ హాస్పిటల్ లకు, ఆరోగ్యశ్రీ అనుసంధానం చేయాలని తెలిపారు. కంటి వెలుగు కింద వైద్య శిబిరాల్లో కంటి పరీక్షలు నిర్వహించాలని, వైద్య శిబిరంలో పరీక్షల వివరాలను అదే రోజు యాప్ నందు నమోదు చేయాలని సూచించారు. వాలంటీర్ సర్వే సక్రమంగా షెడ్యూల్ మేరకు జరిగేలా సంబంధిత ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే స్పందన, జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో అలసత్వం సహించేది లేదని, బాధ్యతగా అర్జీ దారుని సంతృప్తి మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన పనులు సత్వరమే గ్రౌండిన్గ్ చేయాలని, వివిధ స్టేజిలో ఉండే ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ తదితర పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, స్టేజి వారీగా బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, తిరుపతి ఆర్డీఓ కనక నరస రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీహరి, సిపిఓ ప్రేమచంద్రా రెడ్డి, ఎస్ఈ, ఆర్ డబ్ల్యూఎస్ విజయ్ కుమార్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి శంకర్ నారాయణ, ఎస్ఈ ఏపీ ఎస్పీ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయ ఇంఛార్జి అధికారిణి సుశీల దేవి తదితర జిల్లా అధికారులు, తాసిల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

లిడ్ క్యాప్ భూములను పరిరక్షించండి

- జిల్లా కలెక్టర్ కు పరిరక్షణ కమిటీ వినతి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి రూరల్ మండలం దామినేడు లెక్క దాఖలా 71, 71/2, 72/3, 101/2 సర్వే నెంబర్లలోని 5 ఎకరాల భూమిని పరిరక్షించే చర్యలు వెంటనే తీసుకోవాలని మాదిగ లిడ్ క్యాప్ భూముల పరిరక్షణా కమిటీ సభ్యులు తిరుపతి కలెక్టర్ వెంకట రమణా రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు పరిరక్షణా కమిటీ కన్వీనర్ అయిన గౌడపేరు చిట్టిబాబు నేతృత్వంలో కమిటీ చైర్మన్ పి.సుబ్బయ్య, వివిధ దళిత సంఘాల నేతలు, సభ్యులు సోమవారం "స్పందన" కార్యక్రమంలో అర్జీ ఇచ్చి విన్నవించారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మీడియాతో మాట్లాడారు. తిరుపతి, తిరుపతి రూరల్ పరిధిలో భూములకు విపరీతమైన డిమాండ్ రావడంతో వాటి విలువ వేల నుంచి కోట్ల రూపాయల వరకు చేరిన దరిమిలా ఆక్రమణదారుల కళ్ళు ప్రభుత్వ భూములపై పడిందని ఆరోపించారు. ఇందులో భాగమే ప్రస్తుత దామినేడు పరిధిలోని లిడ్ క్యాప్ భూముల వ్యవహారం అని తెలిపారు. ఆ 5 ఎకరాల భూమిని ఆక్రమించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, ఆ భూముల చుట్టూ ఫెన్సింగ్ లేదా గోడ నిర్మించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇవే కాకుండా జిల్లా మొత్తంలో కూడా భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. 1978-79 సంవత్సరంలో తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలోని మాదిగ చర్మ కార్మికుల కోసం చెప్పుల తయారీకి చర్మకారుల సంస్థను ఏర్పాటు చేశారన్నారు. ఈ ఐదు ఎకరాల భూమిలో ఎవరు ప్రవేశించకుండా చుట్టూ ఫెన్సింగ్ రాళ్లు నాటి ఫెన్సింగ్ వేశారన్నారు. ఏపీఐఐసి అధికారులు దామినేడు చెరువుకు ఉత్తరభాగాన బెడ్ పోరంబోకులో దిమ్మెలు కూడా కట్టారని తెలిపారు. మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.సుధాకర్ బాబు మాట్లాడుతూ 2018లో ఈ స్థలాన్ని కబ్జా చేయడానికి కొందరు ప్రయత్నిస్తే దానిపై జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహాసిల్దారులను కలిసి వాస్తవాలను వివరించి కబ్జా కాకుండా ఆ భూమిని పరిరక్షించుకున్నామని తెలిపారు. అయితే గిరిధర్ మురారి, గోవిందరాజులు తమ అనుచరులతో ఈ నెల 3వ తేదీన ఆ భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించారన్నారు. లిడ్ క్యాప్ పరిశ్రమ చుట్టూ నాటి ఉన్న ఫెన్సింగ్ రాళ్ళను పగలగొట్టారని, జెసిబితో చదును చేస్తుండగా తాము అడ్డుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే వీరు అనేక చోట్ల భూముల ఆక్రమణలకు పాల్పడ్డారని విమర్శించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాసారపు గోపి మాట్లాడుతూ లిడ్ క్యాప్ భూములు ఆక్రమణకు గురికాకుండా ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ కానీ ప్రహరీ గోడ కాని నిర్మించి ఆ స్థలాన్ని కాపాడాలని కోరారు. తిరిగి లిడ్ క్యాప్ ను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే తిరుపతి రూరల్ ఎంఆర్ఓ సుబ్రహ్మణ్యం కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. లిడ్ క్యాప్ భూముల చుట్టూ పెన్సింగ్ వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.గంగాధరం, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.వాలముని, ఎమ్మార్పీఎస్ నాయకుడు ఈ.ఆదయ్య, డప్పు కళాకారుల సంఘం నాయకులు గాంధీ, కృష్ణ, రవికుమార్, కాటయ్య, మునిరాజా, పెంచలయ్య, కరాటపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలో భూ వివాదాలు సృష్టిస్తున్న సర్పంచ్

ఆర్డీవోకి వినతి పత్రం సమర్పించిన గ్రామస్తులు

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని నిడిగుర్తి పంచాయతీ సర్పంచ్ ఆ పంచాయతీ పరిధిలో వల్లమేడు గ్రామానికి చెందిన కొంతమంది పేదల భూములలో సర్పంచ్ జండాలు నాటించి ఆ భూములలోనికి ప్రవేశించరాదు అంటూ ఆజ్ఞలు వేస్తూ గ్రామంలో భూ దందా చేస్తూ వివాదం సృష్టిస్తున్నాడు గ్రామస్తులు వివరాలు మేరకు ఏళ్ల తరబడి నిడిగుర్తి పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను సాగు చేసుకుని జీవనం సాగించేవారు 100 మందికి పైబడి ఉంటారు ఇప్పటి వరకు ఏ సర్పంచ్ పేదలు సాగు చేసుకుంటునటువంటి భూమి వైపు కన్నెత్తి చూడలేదని ప్రస్తుత సర్పంచ్ తమకు అనుకూలమైన వారిని మాత్రం భూమిని సాగు చేసుకోమని భరోసా ఇస్తూ తమకు అనుకూలంగా లేని వారి భూములలో జెండాలు నాటి ఆ భూమిలోకి ప్రవేశించవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు అని దీంతో నిడిగుర్తు పంచాయతీ పరిధిలో భూ వివాదాలు ఎక్కువవుతున్నాయని రెవెన్యూ అధికారులు చేయవలసిన పనులు గ్రామ సర్పంచ్ బాధ్యతలు తీసుకోవటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయమై నిడిగుర్తి మాజీ సర్పంచ్ సంపత్ కుమార్ ఆ పంచాయతీ ప్రజలు వాకాడు తాసిల్దార్ కి,గూడూరు ఆర్డీవోకి సోమవారం అర్జీ సమర్పించి సర్పంచ్ భూ దందాపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అర్జీ పూర్వకంగా వారు కోరారు.

చేగువేరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

దుప్పట్లు పంపిణీ చేసిన ఆర్డీవో

విశాలాంధ్ర - గూడూరు : సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం చేగువేరా అని ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం చేగువేరా వర్ధంతిని పురస్కరించుకుని ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు సమీపంలోని వేమంలపాలెం గ్రామ నిరుపేదలు 300 మందికి దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సామ్రాజ్యవాద పాలనతో ప్రజలు అవస్థలు పడుతుండడం గమనించిన చేగువేరా కమ్యూనిజంతోనే ప్రజా స్వామ్యం సాధ్యపడుతుందని భావించి క్యూబాలో ఫిడేల్ కాస్ట్రోతో కలిసి అమెరికా సామ్రాజ్యవాద పాలకులపై అలుపెరుగని పోరాటం సాగించిన గొప్ప యోధుడు చేగువేరా అన్నారు. చెగువేరా సేవా సంస్థను స్థాపించి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్న మండ్ల సురేష్ బాబును అభినందించారు. అనంతరంపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చేగువేరాఫౌండేషన్ అధ్యక్షులు,సభ్యులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో 102 ఫిర్యాదులు

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి సుమారు "102" మంది వారి సమస్యలను స్పందన ద్వారా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్ రావు అడ్మిన్, కులశేఖర్ లా అండ్ ఆర్డర్, విమల కుమారి క్రైమ్ వారు పాల్గొన్నారు.

ఐఐటీలో పబ్లిక్ పాలసీపై వర్క్ షాప్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏర్పేడు సమీపంలోని ఐఐటీలో డిపార్ట్ మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్ సహకారంతో 'పబ్లిక్ పాలసీ ఇన్ ప్రాక్టీస్' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్ షాప్ సోమవారం ప్రారంభమైంది. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు క్షేత్ర స్థాయిలో ప్రజల నిజజీవితాలను గురించి తెలుసుకుంటారని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ వర్క్ షాప్ లో ప్రారంభోపన్యాసాన్ని ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ ఇచ్చారు. ఇక విశ్రాంత ఐఏఎస్ ఆర్.సుబ్రహ్మణ్యం ప్రారంభోపన్యాసం చేశారు. విభాగాధిపతి డాక్టర్ పి.ఎస్.ద్వివేది స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారులు ఎస్ఎం విజయానంద, రాజీవ్ సదానందన్, సీతారాం జనార్దన్ కుంటే, ఆర్. సుబ్రహ్మణ్యం, ఆర్ఎస్ జులనియా, విశ్రాంత ఐపీఓఎస్ కె. సంధ్య, విశ్రాంత ఐఈఎస్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట ఎస్సైగా బ్రహ్మనాయుడు బాధ్యతలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సబ్ ఇన్స్పెక్టర్గా బ్రహ్మనాయుడుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.గూడూరు రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వి. బ్రహ్మనాయుడు బదిలీలపై సూళ్లూరుపేటకు ఇచ్చేశారు. సోమవారం నాడు బ్రహ్మనాయుడు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సూళ్లూరుపేటలో ఈజ్ టీవీంగ్స్, గంజాయి, ట్రాఫిక్ సమస్యలు నియంత్రించేందుకు శ్రీకారం చేస్తామన్నారు. పట్టణంలోని పలువురు ఎస్సైకు శాలువా పూలమాలతో సత్కరించి అభినందన తెలిపారు.

ముక్కంటి సేవలో ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళ హస్తీశ్వర స్వామిని సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు కుటుంబ సభ్యులతో కలసి దర్శించు కున్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంటు సారథి, నాగభూషణం యాదవ్, ఏపీఆర్వోలు పార్థసారధిరెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు రిలీవ్

దుర్గ గుడి ఈవోగా చేరిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్డీవో కేఎస్ రామారావు సోమవారం రిలీవ్ అయ్యారు. అనంతరం విజయవాడలో దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ సమక్షంలో కనకదుర్గ ఆలయ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి ఆర్డీవోగా పని చేస్తున్న కేఎస్ రామారావును విజయవాడ కనకదుర్గ ఆలయ కార్యనిర్వహణాధికారిగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కనకదుర్గ ఆలయ ఈవోగా వెంటనే విధుల్లో చేరాలని కూడా ఆ ఉత్తర్వులో ఆదేశించారు. వాస్తవానికి కేఎస్ రామారావు శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఈవోగా రావడానికి కొన్ని రోజులుగా ప్రయత్నం చేస్తున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కూడా ఇందుకు అంగీకరించారు. త్వరలోనే ముక్కంటి ఆలయ ఈవోగా వస్తారనుకుంటున్న రామారావును ఉన్న ఫళంగా విజయవాడ కనకదుర్గ ఆలయ ఈవోగా బదిలీ చేసింది. కేఎస్ రామారావు దుర్గ గుడి ఈవోగా విధుల్లో చేరారు. తన తండ్రి బాగోగులు చూసుకోవడం కోసం రామారావు మళ్లీ శ్రీకాళహస్తికి రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. కేఎస్ రామారావు స్థానంలో శ్రీకాళహస్తి ఆర్డీవోగా ప్రభుత్వం ఇంకా ఎవరినీ నియమించలేదు.

నేడు డయల్ యువర్ డిఎం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో పరిధిలో మంగళవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజరు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి డిపో పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రయాణీకులు 9959225673 ఫోన్ నంబరుకు తెలియచేయాలని రాజవర్ధన్ రెడ్డి కోరారు. ప్రయాణీకులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరుకున్నారు.

ముదిరాజ్ సంఘ నేతల దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టపాకాయల పేలుడు కారణంగా ఓ కన్ను కోల్పోయిన శ్రీకాళహస్తి కొండమిట్ట ప్రాంతానికి చెందిన గుమ్మడి హరికుమార్ ముదిరాజ్ (29)కు శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రూ.20వేలు ఆర్థికసాయం చేశారు. అదేవిధంగా బాధితుని కుటుంబానికి మూడు నెలలకు సరిపడే వంట సామాగ్రిని అందించారు. తమకు సహాయాన్ని అందించినందుకు కుటుంబ సభ్యులు ముదిరాజ్ సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షులు వల్లమ కన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వైవీ రమణయ్య, ఉపాధ్యక్షులు రాజేంద్ర, గౌరవ అధ్యక్షులు చిన్న సుధాకర్, ప్రధాన కార్యదర్శివెంకటేశ్వర్లు, కోశాధికారి బొజ్జ గోవింద స్వామి, గౌరవ సలహాదారులు తోటకూర కోటేశ్వరరావు, యువత అధ్యక్షులు ఆకుల గురుమూర్తి, పట్టణ అధ్యక్షులు కోనేటి అయ్యప్ప, ముదిరాజ్ సంఘం సభ్యులు శ్రీనివాసులు, సతీష్, రాజా, తిరుపాల్, ఈశ్వర్,సుబ్రమణ్యం,పురుషోత్తం, మునిరాజా, దేశయ్య పాల్గొన్నారు.

బంజారా సేవాసంఘ్ అధ్యక్షుడుగా జాటోత్ భాస్కర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: అఖిల భారత బంజారా సేవాసంఘ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా టీటీడీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అయిన జాటోత్ భాస్కర్ నియామకం అయ్యారు. ఈ మేరకు సేవాసంఘ్ జాతీయ అధ్యక్షుడు, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి బాబురావు చౌహాన్ సోమవారం జాటోత్ భాస్కర్ కు తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ బంజారా సంతతికి చెందిన స్వామి హతీరాం బావాజీకి చెందిన అనేక ఆస్తులు, స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని వ్యాఖ్యానించారు. వాటి పరిరక్షణకు టీటీడీ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దేశంలో 15 కోట్ల జనాభా కలిగిన బంజారాల హక్కులను ప్రభుత్వాలు కాపాడి, చట్టబద్ధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన బంజారా సేవాసంఘ్ అధ్యక్షుడుగా నియమితులైన జాటోత్ భాస్కర్ కు పలువురు ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు, టీటీడీ ఉద్యోగ సంఘాల నాయకులు అభినందనల శుభాకాంక్షలు తెలిపారు.

టీటీడీ ట్రస్టులకు విరాళం

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రాజమండ్రికి చెందిన డాక్టర్ నారాయణ రాజ్ రూ.11 లక్షల 11 వేల 116, పశ్చిమగోదావరికి చెందిన వెన్న హరిబాబు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు సోమవారం విరాళంగా అందించారు. అదేవిధంగా ముంబైకి చెందిన ప్రముఖ గాయని కీర్తిశేషులు లతా మంగేష్కర్ వీలునామ మేరకు, వారి సోదరి ఉషా మంగేష్కర్ రూ.10 లక్షలు టీటీడీ ట్రస్టులకు అందించారు. ఇందుకు సంబంధించిన డీడీని తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి. ధర్మారెడ్డికి దాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శేషుబాబు, మిలింద్ నర్వేకర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వర్లు సమస్యతో

నిత్యావసర సరుకుల వాహనదారుల నిరసన

విశాలాంధ్ర - నారాయణవనం : నారాయణవనంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సర్వర్లు పనిచేయడం లేదని నిత్యావసర సరుకులను ప్రజలకు అందించడానికి ఆలస్యం అవుతుందని వాహనదారులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా వాహనదారులు మాట్లాడుతూ ఐదు రోజులగా సర్వర్లు పనిచేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు నిత్యవసర సరుకులు సకాలంలోఅందించడానికి తమ సమస్యను పరిష్కరిం చాలని తాసిల్దార్ ను కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర- నాయుడుపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలందరికీ మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని నాయుడుపేట మున్సిపల్ కమీషనర్ వి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మూరు అర్బన్ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ప్రారంభించారు. ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి, చదలవాడ కుమార్, డాక్టర్లు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు అయిన పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(PCHFL), తిరుపతి వారి సూచనల మేరకు తెలియ జేయడమేమనగా... జి.సాయిమానస భర్త కె.సునీల్ కుమార్ ఋణమంజూరి విషయమై బ్యాంకు వారిని సంప్రదించినారు. సదరు సాయిమానస గారు శ్రీ సి.పార్వతమ్మ గారికి చెందిన రిజిష్టర్డ్ విక్రయ పత్రం నెం. 2180/1960 మరియు వీలునామా పత్రం నెం.27/2008లోని దిగువ తెలిపిన షెడ్యూలు స్థిరాస్తిని కొనుగోలు చేయుదలచినారు. కావున సదరు విక్రయంపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల వ్రాతపూర్వకంగా దిగువ తెలిపిన సంతకందారును ఈ ప్రకటన వెలువడిన 14 రోజులలోపు సంప్రదించగలరు.

SCHEDULE: Tirupathi District - TirupatiRegistration District - Tirupathi - Renigunta sub-district - Tirupati Rural Mandal - Tiruchanur Village Accounts - Sy.No.425 - Tiruchanur Gram Panchayath - Mitta Veedhi - house D.No.3-22 - Ladu House - bounded on: East : House vide D.No.3-21, West : House vide D.No.3-23, North : Mitta Veedhi, South : Gramapachayath Drainage Kaluva. In between this site measuring East to West 23 ¼ fts or 7.091 mts, North to South 60 ¾ fts or 18.528mts. Admeasuring 1412.43 Sq.fts. or 156.93Sq.yards of site and in it constructed an extent of 756 Sq.fts. of ground floor ladu house and an extent of 756 Sq.fts. of first floor Ladu house together with structures and fixtures along with electricity service connection, etc.

మావిళ్ళ హరీష్, అడ్వకేట్,
తిరుపతి, సెల్: 9949995779